


# జనార్దనం ప్రేమోదంతం

ఏ ముహూర్తాన ప్రారంభించాడో కానీ, మా జనార్దనం ప్రేమకథ ఇలా అయిపోయింది.

అసలు ఏ మాట కా మాటే చెప్పుకోవాలి. మా జనార్దనం ఇటువంటి ప్రేమగాడవల్లో పైగా, ముందూ పెద్దవాడూకాదు ఢక్కామొక్కీలు తిన్నవాడూకాదు. అందుచేత వాడు ప్రేమగాడవల్లో పడ్డాడన్నా, అందులోంచి ఓ పట్టాన బయటపడలేక పోయాడన్నా సన్నిహితులందరికీ బాధ కలిగింది.

వాణ్ణి చదువుకునే రోజుల్లో చూసి, వాళ్ళూ ఈ మధ్యన చూడని మిత్రులెవ్వరూ వాడు ఇటువంటి గాడవల్లో పడ్డాడని చెబితే నమ్మరు సరికదా, అలా చెప్పినవాళ్ళని నానామాటలూ అంటారు.

అలా అన్నారంటే వాళ్ళ తప్పుమాత్రం ఏముంది? జనార్దనం అలా ఉండేవాడు చిన్నప్పుడు.

చదువుకునే రోజుల్లో పదిమంది కూడి ఏదో అమ్మాయిలని గురించి మాట్లాడేటప్పుడు వాడు ఆ సంభాషణల్లో పాల్గొనేవాడుకాదు. తామే ఏమీ అనకపోయినా, వాళ్ళూ, వీళ్ళూ అనే మాటలు విని ఆనందించేవారు కొందరు, కాస్త్రీను. వీడు అదీ లేదు.

సంభాషణ అమ్మాయిలనీ వాడికి మళ్ళాగానే అక్కడి నించి లేచి వెళ్ళిపోయేవాడు.

అంతేకాదు, వాడికి తగని సిగ్గూ, భయమూను. అందుకే సాధ్యమైనంతవరకు ఒంటరిగానే తిరిగేవాడు. మరీ ముఖ్యులైన కొద్దిమంది స్నేహితులతోమాత్రం మాట్లాడుతూండేవాడు. ఆ మాటలే నా ఆ రోజు చెప్పిన పాఠాన్ని గురించో, తనకి అర్థంకాని అంశాన్ని గురించో!. . .

దీనికంతకీ కారణం వాళ్ళ వాళ్ళువాళ్ళు పెంచిన పద్ధతే అని చెప్పాలి.

వాడి తల్లిదండ్రులకి వాడు ఒక్కగానొక్క కొడుకు. అతి గారాబంగా పెరిగాడు. ఎండ తగిలితే కాళ్ళు కందిపోతాయనీ, మాట్లాడితే నోరు నొచ్చుతుందని పువ్వుల్లో పెట్టి పెంచి, కంటికి రెప్పలా కాపాడారు. అంత అలాగ పెరిగిన కారణాన జనార్దనం ఓ విధంగా అమాయకుడుగానే తయారయాడని చెప్పాలి! బడికి వెళ్ళిపోయిస్తే ఇంకెప్పుడూ వాడు విడిగా వీధిలోకి వచ్చిన సందర్భం లేదు.

ఇలాగ పెరగటంవల్ల ఆ ఈడు పిల్లలకి మామూలుగా తెలిసే విషయాలనేకం వాడికి తెలవలేదు.

అటువంటి జనార్దనం ప్రేమవ్యవహారాల్లో పడ్డాడంటే ఆశ్చర్యపడనివాళ్ళు ఎవరుంటారు?

వాడేనా స్వంతంగా దిగలేదు ఇందులోకి. వాళ్ళింట్లోకి ఈమధ్యన అద్దెకువచ్చినవాళ్ళ అమ్మాయి రాధకి, తనకీ ఈడూ జోడూగా ఉంటుందని తన తల్లి, రాధ తల్లి కలిసి అనుకోవటం ఒకసారి వాడి చెవిని పడింది. ఎలాగూ పెళ్ళి ప్రస్తావన పెద్దవాళ్ళు తెస్తున్నారు కదా అని ఈలోగా కొంచెం ప్రేమించి చూద్దామను కున్నాడు జనార్దనం, తన ఈ ప్రేమవ్యవహారానికి పెద్దల ఆశీర్వచనబలంకూడా ఉంటుందనే విశ్వాసంతో.

ప్రేమించాలన్న నిర్ణయానికైతే వచ్చాడుకానీ, తీరా క్రియకి వచ్చేసరికి ప్రేమించటం ఎలాగో తెలియక ఇబ్బందిపడ్డాడు. తను ఇలా ఇదయిపోతూంటే ఏమీనా కుట్టనట్టు కూచున్న రాధను చూస్తే కోపమూ వచ్చింది; చిరాకూ వేసింది.

తను చిన్న మాట ఆమెకూడా వినిఉంటుందికదా? అటువంటప్పుడు చక్కగా ఏదో శుభముహూర్తం ఒకటి చూసి, ఒంటరిగా తనని కలుసుకుని, తన ప్రేమకాస్త వ్యక్తపరిస్తే సరిపోతుంది కదా? తను వెంటనే ఒప్పేసుకుని, తన మనస్సులో మాట ఆమెకు చెప్పేస్తాడు. అంతటితో ఉభయపక్షాలపెద్దవాళ్ళకీ, వధూవరులకూ పరస్పరం అంగీకారమైన ఆ వివాహం అతి త్వరగా జరిగిపోతుంది. ఆ అమ్మాయికి బొత్తిగా ఈ ఆలోచనే తట్టినట్టు లేదు.

అప్పుడు వెంటనే జనార్దనానికి ఇంకో అందమైన ఆలోచనకూడా తట్టింది. తనే రాధని ఒంటరిగా కలుసుకుని ఈ ఆలోచన కాస్తా ఆమెకు చెప్పేస్తే, ఆమె వెంటనే తన సూచనలను, సలహాలను పాటించి ప్రవర్తించినట్లయితే అప్పుడు పని మహా సులువుగా అయిపోతుంది.

అయితే ఈ కలుసుకోవటానికేనా ఒక అవకాశమంటూ లభించాలి గదా! ఆఅవకాశంకోసం ఎదురు చూస్తున్నాడు జనార్దనం. అసలే చిన్నదైన ఆ ఇంట్లో రెండు కాపురాలవాళ్ళుండటంవల్ల ఇంకా ఇరుకవుతుంది.

సినిమాలలోనూ, కథలలోనూ కనిపించినంత తేలికకాదు ప్రేమించడం. అందునా కొందరి ఆరోగ్యానికి 'ప్రేమ' అసలు సరిపడదు. నలుగురినీ చూచి, గుళికలాగా మింగినా అది వికటిస్తుంది. అలాటి భయస్థులు చక్కగా భార్యాలోలురు కావడమే అన్నివిధాలా మంచిది.

అందుచేత రాధని ఒంటరిగా కలుసుకోవటం అసంభవమైపోయింది. పైగా, ఆమె వీథిలోకివచ్చినా, పెరట్లోకి వచ్చినా చెల్లెళ్ళనో, తమ్ముళ్ళనో వెంటబెట్టుకుని మరీ వస్తూంది. అసలే లోగడ అమ్మాయిలతో మాట్లాడిఉండకపోవటంవల్ల ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేకపోయాడు జనార్దనం.

పరిస్థితులన్నీ ఇలా ఉండటంవల్ల జనార్దనానికి ఒళ్ళు మండిపోతూంది. కనిపించిన వాళ్ళందరిమీదా కారాలు, మిరియాలు నూరేసి లోపల్లోపలే శపిస్తున్నాడు.

తను రాధను ప్రేమించినవాడై, ఆమెతో ఏకాంతంగా

## మధిర భానుమూర్తి

మాట్లాడాలని అభిలషిస్తూంటే తమకి ఆ ఏకాంతం లభించేలాగు చెయ్యాలని మిగిలినవాళ్ళకి ఎందుకు తోచటంలేదో అర్థం కావటం లేదు! ఇంత చిన్న విషయం గ్రహించలేని ఈ తెలివితక్కువ దద్దమ్మలంతా ప్రతిదినం జాతీయాంతర్జాతీయసమస్యల మీద చర్చిస్తూంటే తనకి అరికాలి మంట నెత్తికెక్కుతూంది.

తనకైతే మొదట్లో ఇటువంటి అభిప్రాయమేమీ రావటంలేదు కలగలేదుకాని, తీరా చేసి ఇంతవరకూ వచ్చేశాక ఇప్పుడు మాన బుద్ధి కావటంలేదు.

జనార్దనం కోపానికి ప్రథమంగా గురిఅయిన వాళ్ళు రాధ తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూను. అస్తమానం అలా అక్కయ్యను పట్టుకు తిరగడం చాలా దురలవాటు.

దానివల్ల తనకి ప్రస్తుతం కలిగిన కష్టంమాట అలా ఉంచి, రేపు పెళ్ళైనా రాధకి, తనకి పెళ్ళయిపోయి, రాధ తనతో వచ్చేస్తే ఇప్పుడింతగా అలవాటుపడిన పిల్లలు బెంగపెట్టుకోరూ? ఈమాత్రమైనా వాళ్ళకెందుకు తోచలేదో అతనికి తోచలేదు.

అయినా వాళ్ళని, పిల్లని అనుకోవటం ఎందుకు? ఇంత చిన్నతనంలో ఇంత చిన్నపిల్లల్ని కట్టిన తన తండ్రిని అనుకోవాలిగాని! ఈ పెదవాళ్ళు ఇళ్ళు కట్టేటప్పుడు సరిగ్గా ఆలోచించరు కాబోలు! లేకపోతే ఇంత తెలివితక్కువగా ఎందుకు కడతారు? ఏ సినిమాలో చూసినా, ఎంతో విశాలంగా ఉంటాయి! వీళ్ళు ఆ సినిమాలు చూసైనా ఇళ్ళు విశాలంగా కట్టించుకోకూడదూ! చక్కగా సినిమాలన్నింటిలోనూ హీరో, హీరోయిను భాగ్యవంతులైనా సరే, నిరుపేదలైనా సరే, గొప్పఇళ్ళలో ఉంటున్నా సరే, సూర్యచంద్రులు లోపలే కాపురముండే పూరిగుడిసెలో ఉంటున్నా సరే, తిండికున్నా లేకపోయినా ఇంటి వెనకాల చక్కని గార్డెన్ ఒకటి తప్పనిసరిగా పెంచుతారు. అది ఎంత


ఇంట్లోనే ముద్రించుకొనే పాకెట్ ప్రెస్



పేర్లు, చిరునామాలు, ఉత్తరాలు, లేబిల్సు వగైరాలను దీని సహాయంతో ఇంట్లోనే చక్కగా ముద్రించుకొనవచ్చును. నెం. 1 రు. 2—95. నం. 2 రు. 3—70. నం 3 రు. 4—85. స్పెషల్ రు. 6—75. ఉత్తమమైనది రు. 9—95. ఉత్తమ తరగతి పిక్చరు పెద్దసైజుది రు. 12-75. నోటీ హార్మోనియం నం. 1 రు. 4—50. స్పెషల్ రు. 5—50. ఉత్తమం రు. 7—50. పాకింగ్, పోస్టేజి రు. 2-25.

**AMERICAN STORE (PA-9)**
**265|12|1|C, Gopal Lall Thakur Road,**
**CALCUTTA-36.**






మీ అభిమాన పాత్రమైన

కేశవర్ధిని

అందచందాల కొత్త అట్టపెట్టెను అవతరిస్తున్నది!

త్వరలో మార్కెటుకు రానున్నది!

ఉత్పత్తిదారు:

కేశవర్ధిని ప్రాడక్ట్స్,

మద్రాసు-14

GP.

ఉపయోగం? ఇప్పుడు తమ ఇంటి వెనక అటువంటి తోటేగనక ఉంటే ఆ సినిమాల్లో జంటలకిమల్లే తను రాధాకూడా ఆ తోటలో ఏకాంతంగా కలుసుకునే అవకాశం ఉండేది కదా?

అసలు అందుకే జనార్దనానికి సినిమాలో తలిదండ్రులంతగానో వచ్చారు. తరవాత పెళ్లికి ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా, ముందర అమ్మాయి, అబ్బాయి కలుసుకునేటందుకు కావలసిన అవకాశాలన్నీ వాళ్లే కల్పిస్తారు. ఇంక వాళ్లకి బాధేముంది? ఎంచక్కా ప్రేమించుకుంటున్నారు, మాటల్లోనూ, పాటల్లోనూ కూడా. ఇన్నీ అయాక సినిమా తలిదండ్రులు కొందరు పెళ్లిళ్లకి ఒప్పుకోవటం లేదనుకోండి! కాని మా జనార్దనం దృష్టిలో అదొక పెద్ద పాయింటుకాదు. ఇన్ని అవకాశాలు కలిగి, మనుష్యులు కలుసుకుని, మనస్సులు విప్పి మాట్లాడుకున్నాక పెళ్లి ఒక్కటి జరక్కపోయినా ఫరవాలేదన్నది మా జనార్దనం మతం. ఇప్పుడు తనకి అటువంటి సదుపాయాలేవీ లేక పోగా, అసలు ఒక్కసారేనా కలుసుకుందుకు అవకాశం కలగటంలేదు.

మావాడు ఇలా ఆలోచిస్తూండగానే ఒకరోజు అనుకోకుండా రాధే పలకరించింది వీణ్ని. కాని ఆ పని హఠాత్తుగా అనుకోకుండా జరగటంవల్ల జనార్దనం ఆ క్షణంలో మాట్లాడలేకపోయాడు.

ఆనాడు రాధ బళ్లోకి వెళ్లి ఇంకా ఇంటికి రాలేదు. అంతలో ఎరిగిఉన్నవాళ్ల ఇంటివద్దనుండి అర్జంటుగా కబురు వస్తే రాధ తల్లి, వాళ్లూ అందరూ వెడుతూ ఇంటికి వేసిన తాళం తన తల్లికి ఇచ్చి వెళ్లారు. ఎక్కడికేనా వెళ్లినప్పు డిలాగ చెయ్యటం అలవాటు కావటంవల్ల "అత్తయ్యగారూ! మా తాళంచెవి ఇస్తారా? . . ." అంటూ రాధ లోపలికి రావటమూ, వీధి గదిలో పడకకుర్చీలో నడుం వాల్చి ఆలోచనలో పడిఉన్న జనార్దనం కళ్లు తెరిచి చూచి, తన కళ్లని తానే నమ్మలేక, తెరిచిన కళ్లూ, నోరూ ముయ్యకుండానే పెరట్లో పనిచేసుకుంటున్న తల్లిని పిలవటమూ, ఆవిడ వచ్చి, తాళంచెవి రాధకిచ్చి, వాళ్ల అమ్మా వాళ్లూ ఎక్కడకో వెళ్లిన వైనం చెప్పటమూ, అప్పుడే వచ్చిన రాధ అంతలోనే విద్యుల్లతలా మాయం కావటమూ ఒక్కక్షణంలో జరిగిపోయాయి. అది అయిన కాస్సేపటికిగాని అసలు మళ్లీ మనలోకి రాలేదు జనార్దనం.

అంతకుముందు ఇన్నాళ్లనుంచీ రాధ కనిపించగానే ఆమెకు చెప్పాలని కష్టపడి కట్టిఉంచిన వాక్యాలలో ఒక్కటీ ఆ సమయానికి గుర్తుకి రాలేదు; క్షణంసేపు కూడా ఆమె ముఖంలోకి, సూటిగా చూడలేకపోయాడు. పైగా, ఆమె అలా ఇంట్లో అడుగుపెట్టగానే తన ప్రమేయం లేకుండానే తన శరీరం పెరట్లోకి వెళ్లిపోయింది; తన నోరు తల్లిని పిలిచింది; రాధని ఆమె సమాధానపరిచి పంపివేసింది. క్షణాలమీద జరిగిపోయిన ఈ వ్యవహారంలో తన ప్రమేయమేమీ లేదు; అంతా అయేదాకా జరిగినదేమిటో తనకి తెలవనూలేదు.

చెప్పకుండా చెయ్యకుండా రాధ హఠాత్తుగా ప్రవేశించటంవల్లనే ఇదంతా ఇలా జరిగిందని, అలా కాక ఆమె కాస్త ముందు తెలియపరిచి ఉంటే



మీ సెక్రటరీని డిస్మిస్ చేసెయ్యాలి సార్.
ఝూకోరా-మీరు బయటకెళ్లారని చెప్పాడు.

తను సిద్ధంగా ఉండిఉండేవాడని అనుకున్నాడు మావాడు.

దరిమిలానుకూడా ఇటువంటి అవకాశాలు ఒకటి రెండు రానూ వచ్చాయి, ఇప్పటిలాగే మా జనార్దనం వాటిని సద్వినియోగం చేసుకోలేకనూ పోయాడు. ఇంతలోకీ, అన్ని ప్రేమకథల్లోకిమల్లేనే మా జనార్దనం ప్రేమకథలోకి కూడా విలన్ పాత్రధారి ప్రవేశించాడు.

అతడే రాధను చూసుకునేందుకు వచ్చిన పెళ్లికొడుకు. వచ్చినవాడు వచ్చినట్టే అమ్మాయిని చూసి వెళ్లిపోవచ్చా? అలా వెళ్లలేదు. రాధను చూసీ చూడగానే పళ్లికిలించి "నాకు అమ్మాయి నచ్చింది. నేను చేసుకుంటాను" అన్నాడు.

అంతే! వారం తిరక్కుండానే పెళ్లి అయిపోయింది. ఇట్టే వచ్చాడు; అట్టే పెళ్లాడేశాడు; అమ్మాయిని తీసుకు చక్కాపోయాడు. ఇదంతా కనురెప్పపాటు కాలంలో జరిగిపోయినట్టు ఉంది జనార్దనానికి.

అసలు ఆ విలన్‌గాడు వచ్చిన రోజునుంచీ ఆలోచించటం మొదలుపెట్టాడు, వాడి బారినుండి తన రాధను కాపాడటం ఎలాగా? అని. మరి, రాధకి ఆ విలన్‌గాడంటే ఎటువంటి అభిప్రాయం ఉందో తెలవలేదు తనకి. ఆమె వాడిని ఇష్టంగా పెళ్లాడిందా? అయిష్టంగానా? అయిష్టంగా పెళ్లాడిందంటే తనకి సంతోషం; ఇష్టంగా పెళ్లాడిందంటే తనకి కష్టం. కాని ఒక్కటి మాత్రం నిజం. ఆమె అయిష్టంగామాత్రం లేదని గ్రహించగలిగాడు.

ఇది గ్రహించగానే మరో సమస్య తలఎత్తింది. తాను ఇన్నాళ్లూ ఇంట్లో ఉండి శతవిధాల ఆలోచించినా సాధించలేని ఈ కార్యాన్ని ఆ విలన్‌గాడు అట్టే వచ్చి ఇట్టే ఎలాగ సాధించగలిగాడు?

ఎంత ఆలోచించినా అంతుచిక్కకపోగా ఈ బాపతు వ్యవహారాల్లో కాస్త చెయ్యితిరిగిన అప్పారావుని అడిగేశాడు, ఎట్టకేలకు రహస్యంగా.

"నువ్వసలు ఆ అమ్మాయితో నీ బాధ చెప్పావా?" అని అడిగాడు అప్పారావు.

"చెబుదామనే అనుకున్నాను. కాని, ఏదీ? సరైన అవకాశం రాందే? . . ." అన్నాడు జనార్దనం.

"అవకాశం అనేది మన్ని వెతుక్కుంటూ పరుగెత్తుకునిరాదు. మనమే అవకాశాల్ని సృష్టించుకోవాలి! . . ." అని హితబోధ చేసి వెళ్లిపోయాడు అప్పారావు.





బసవన్న గీతం
ఫోటో—కాటూరి కృష్ణమూర్తి (నూతక్కి)

గతజలసేతుబంధనం ప్రయోజనకారికాదు కనక, అంతటితో రాధను గురించిన ఆలోచనలన్నీ కట్టి పెట్టేసి, ప్రేమవ్యవహారానికికూడా స్వస్తి చెప్పేశాడు జనార్దనం.

అయితే జనార్దనంలాంటి బుద్ధిమంతులని పాడు చేసేటందుకు భగవంతు డనేకమందిని సృష్టిస్తాడు. అటువంటివారిలో సరళ ఒకర్తె.

ఓ రోజు ఒకసారి రోడ్డుమీద తటస్థపడింది జనార్దనానికి; తరవాత గుళ్లోను, మరోసారి ఒక బట్టల కొట్లోను. మనకి రోజూ ఎందరు తగలటంలేదు? వాళ్లందరూ మన్ని ఇబ్బందిపెడుతున్నారా? మనం వాళ్లనిగురించి ఆలోచిస్తామా? — అయితేనేం? సరళమాత్రం జనార్దనాన్ని నిజంగానే ఇబ్బంది పెట్టింది.

మొదటిసారి నవ్వింది; రెండోసారి సమాధానంగా తాను చిరునవ్వు నవ్వేదాకా వదల్లేదు; మూడోసారి, "ఏమండోయ్, బావగారూ. కులాసానా? . . ." అంటూ వరస కలిపి మరీ పలకరించింది; నాలుగోసారి నరాసరి ఇంటికే వచ్చేసింది.

ఇంక ఈ ప్రేమగొడవల్లోకి దిగకూడదు అన్న తన నియమాన్ని తాను పాటిస్తూండగా ఆమే వచ్చి ప్రేమించుకుంటూంది కదా, పోనీ, మనకేంలెమ్మని ఊరుకున్నాడు జనార్దనం. దాంతో ఆ పిల్ల మరీ చనువుతీసుకుని వేళాకోళాలు చెయ్యటం ప్రారంభించింది. తగుమాత్రపు బీరకాయపీచు బాంధవ్యం కూడా కలిసేసరికి మరీ చనువెక్కువైంది. ఎలాగూ బావా మరదళ్ల వరసే కదా అని సహించాడు జనార్దనం.

ఇలా ఉంటూనే ఓ రోజు ప్రొద్దుటే వచ్చి, "బావగారూ, శుభలేఖ ఇదిగో! తప్పకుండా రావాలి మీరు! . . ." అని ఆహ్వానించింది.

అందించిన శుభలేఖ చూసిన జనార్దనం క్షణంలో సగం కొయ్యబారిపోయి, మళ్లీ అంతలోనే తేరుకుని, "అయితే . . . నీకు పెళ్లన్నమాట! . . ." అన్నాడు.

"అవును! . . ." అందామె.

"మరి . . . మరి . . ." అని నీళ్లు నమిలాడు.

"ఏమిటా నసుగుడు? చెప్పేదేదో మాటిగా చెప్పరాదూ? . . ."

"అదికాదు . . . నన్ను . . . నన్ను . . . నన్ను చేసుకుంటావేమోననుకున్నాను ..." అనేశాడు తెగించి.

"అలాగా! మరి నా కెప్పుడూ చెప్పారుకాదేం? నేను కనిపిస్తేనే భయపడి పారిపోతూండేవారు; పది మాటలకి ఒక మాట చెప్పేవారు. మీకు నేనంటే ఇష్టం లేదేమోననుకున్నాను . . . మా అమ్మ మీ సంబంధం మాటంటేకూడా అదే చెప్పాను . . . ."

"అంటే . . . నేనంటే నీ కిష్టమేనా . . ."

"ఇంక ఇప్పుడవన్నీ ఎందుకు? . . ." అనేసి వెళ్లిపోయిం దామె. ఏమీ అర్థంకాక అలాగే ఉండి పోయాడు జనార్దనం.

ఆప్తుడైన అప్పారావుతో ఈ వైనం చెప్పినప్పుడు "ఆ అమ్మాయి ప్రవర్తన చూసిఅయినా గ్రహించలేక పోయావుట్రా? — చవటా? ..." అని మందలించాడు. తన లోపం ఏదో అర్థమైనట్టే కనిపించింది ఆ క్షణంలో జనార్దనానికి.

తనలో లోపం ఉన్నందువల్లనే అప్పారావు తనని "చవట" అన్నాడని సరిపెట్టుకున్నాడు మనస్సులో. ఇంకమీదటనైనాసరే సరిగ్గా ప్రవర్తించాలనుకున్నాడు.

అలాగని మా జనార్దనం మళ్లా ప్రేమగొడవల్లో పడదామని అనుకున్నాడని అర్థంకాదు. నిజానికి ఇంక ఆ గొడవ వదులుకున్నాడు మావాడు, అప్పటికి సంపాదించిన అనుభవాన్ని పురస్కరించుకుని.

అయితేనేం? వద్దనుకుంటూనే మాధవి గొడవలో ఇరుక్కుపోయాడు జనార్దనం.

ఎదరింట్లో కొత్తగా దిగిన ఆఫీసరుగారి అమ్మాయి మాధవి. ఆమె పట్నంలో పైచదువులు చదువు కుంటూంది. చాలా సరదాగా మాట్లాడుతుంది. ఎరమరికలు లేకుండా స్వేచ్ఛగా పదిమందిలో మసులు తుంది.

పల్లెటూళ్లో పెరిగిన జనార్దనికి మాధవి అలా తిరగటం, మాట్లాడటం కొంచెం విచిత్రంగానే ఉన్నా బాగానే ఉన్నట్టనిపించింది. ఎంచేతంటే, ఆ విధంగా మాధవితో మాట్లాడే అవకాశం లభించింది జనార్దనానికి.


ఓ రోజు ఎక్కడికో వెళ్లి మునిమాపువేళ ఇంటికి వస్తున్న జనార్దనాన్ని పిలిచి మరీ అడిగింది మాధవి. "ఏమండీ? ఏమన్నా పుస్తకాలుంటే ఇస్తారా? బొత్తిగా ఏమీ తోచటంలేదు. . ." అని.

తనదగ్గిర పుస్తకాలేం లేవుకాని, ఆ అందమైన అమ్మాయి అడిగినందువల్లను, ఆప్తమిత్రుడు అప్పారావు లోగడ చేసిఉన్న హెచ్చరికవల్లను జాగ్రత్త పడ్డవాడై "మీకేం పుస్తకాలంటే ఇష్టం?" అని అడిగాడు, అక్కడికి ఆమెకి కావలసిన పుస్తకాలన్నీ తనదగ్గిర సిద్ధంగా ఉన్నట్టు.

ఆవిడ చెప్పింది తనకు కావలసిన పుస్తకాల జాబితా. మరునాడు ఉదయం ఇస్తానన్నాడు వాటిలో కొన్ని.


వాయిదాలమీద ట్రాన్సిస్టర్లు

నెలకు రు. 30/- ం వాయిదా చెల్లుబడిమీద 'నేషనల్' పోర్టబుల్ 3 బాండ్సు ఆల్ వరల్డ్



ట్రాన్సిస్టరు పగులనట్టి ప్లాస్టిక్ కాబినెట్‌లో పొందండి. వ్రాయండి.

**JAGSON AGENCIES (APV-88)**
**P. B. 1212, Delhi-6.**




## 1968 లో మీ అదృష్టము

ఏదైన ఒక పుష్పం పేరున్ను, మీ చిరునామాయున్ను వ్రాసిన ఒక పోస్టు కార్డుమాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలలో వ్యాపా



రంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషను, బదిలీ, సంతానం, వివాహం, సౌఖ్యం, మొదలైన వివరములు, దుష్ గ్రహ వీక్షణలకు శాంతి విధానములతో పాటు రు. 1-25 పై.లకు పంపగలము. పోస్టేజి అదనం. ఒకసారి చూచిన మీకే తెలియగలదు.

**PT. DEV DUTT SHASTRI**
Raj Jyotshi (A.P.W.)
**P.B. No. 86, JULLUNDUR CITY**



సంసార బాధ్యత

కత్తిరింపు చిత్రం—వెల్లటూరి పూర్ణానందశర్మ. (వెల్లటూరు)

బంధుమిత్రుల ఇళ్ళన్నీ గాలించి, బ్రతిమాలి, బామాలి ఎలాగో కొన్ని పుస్తకాలు పోగుచేసి సూర్యోదయానికి ముందే సిద్ధంగా ఉన్నాడు. అంచేత పొద్దుటే మాధవి వచ్చేసరికి వెంటనే ఇచ్చేశాడా పుస్తకాలు. ఆమె ఎంతో సంతోషించి, ఎన్నోవిధాల కృతజ్ఞత తెలియపరుచుకుంది. ఆ మాటలు వింటూంటే జనార్దనానికి మరో లోకంలో ఉన్నట్టే ఉంది. తనలో ఉండుకున్న శక్తిసామర్థ్యాలను, ఘనతను బయటపెట్టే అవకాశం, గుర్తించే వ్యక్తి ఈనాటికి తనకు లభించినందుకు ఎంతో సంతోషించాడు. 'ఇప్పుడు ఆ అప్పారావు వస్తే వాడికీ బాగా అర్థమయ్యేది మన ఇది యేమిటో? ...' అనుకున్నాడు.

ఈ విధంగా దఫదఫాలుగా మాధవి తనకి కావలసిన పుస్తకాల జాబితా జనార్దనానికి ఇవ్వటం, అతడిచ్చిన పుస్తకాలను ఆమె చదివేసి తిరిగి ఇచ్చెయ్యటం అలవాటయిపోయింది.

ఇలా జరగా జరగా ఎట్టకేలకు ధైర్యంచేశాడొకనాడు జనార్దనం. మాధవి వాళ్ళింట్లో ఎవ్వరూ లేని అదును కనిపెట్టి, కొన్ని నీళ్ళూ, కొన్ని మాటలూ కలిపేసి నమిలేసి, మిగిలిన మాటలు ఆమెతో అన్నాడు, "నేను ... నిన్ను ... ప్రేమిస్తున్నాను ... మనం... పెళ్ళి ... చేసుకుందామా? ..." అని. ఆ మాటలు కూడా గబగబా అనేసి చప్పున ఊరుకున్నాడు.

తను ఆ మాట అనటం తడవుగా ఆమె అంగీకరిస్తుందని, అసలు ఆ మాటలు తానే అనుకుంటూందా? — అని ఆమె ఎదురు చూస్తూందని నమ్మాడు జనార్దనం.

కాని ఆమె జవాబుమాత్రం అతణ్ణి పిచ్చివాణ్ణి చేసింది.

"ఓరి పశువా? ఇదిట్రా నీ నిజస్వరూపం? ..." అంది.

అయినా వాడు తొట్రుపడలేదు. "అయ్యో! అదేమిటి? అలాగంటావ్? మనం ఎంత ఇదిగా ఉంటున్నాం? ..." అన్నాడు.

"ఓరి నీ ఇది మండిపోను! ఆడది, మగాడు మాట్లాడితే ఇంక ప్రేమా, పెళ్ళీతప్ప మరేం లేవా? ఇంతలో ఉన్నావన్నమాట! ఇంకా నువ్వేదో సరైనవాడవనుకున్నాను ..." అని, "ఇంకెప్పుడూ మా గుమ్మం తొక్కకు — ఫో ..." అని గర్జించిందామె.

దానితో ఉలిక్కిపడ్డాడు మావాడు. చవటలాగ ఉండద్దనీ, చొరవచెయ్యమనీ అప్పారావు పదేపదే చెప్పినమీదట పోనీ అని ఇంతమాత్రపు చొరవ చేస్తే ఎంతలేసిమాటలనేసింది? నయం! ... తనింకాస్త చొరవ చేస్తే ఎంత కథ అయ్యేదో కదా? అక్కడికింకా అదృష్టవంతుడనే చెప్పాలి!

చొరవచెయ్యకపోతే చవట అన్నాడు అప్పారావు. చొరవచేస్తే పశువు అంది మాధవి. ఎటూ పాలుపోక కాస్సేపాలోచించి చిట్టచివరికి ఒక నిర్ణయానికి వచ్చేశాడు. చచ్చిపోయినాసరే, ఇంక ఎన్నడూ ఇటువంటి అలవాటులేని ప్రేమగోడవల్లోకి దిగకూడదు. ఎలాగూ ఇంతవరకూ వచ్చింది గనక పెళ్ళిచేసేసుకుంటే అంతటితో ఈ గొడవ వదిలిపోతుంది! ... ఆ పెళ్ళేనా తనకి పిల్లని ఏరుకోవటం చాతకాదని ఇదివరకే బుజువయిపోయింది గనక, తలిదండ్రులు తెచ్చిన పిల్లనే చేసుకుంటే ఒక పని అయిపోతుంది కనక అలాగే చేసుకుందుకు నిర్ణయించుకున్నాడు.

ఆ నిర్ణయానుసారంగానే తలిదండ్రులు ఏరి తెచ్చిన పిల్లకి మూడు ముళ్ళూ వేసేశాడు మళ్ళీ మాట్లాడకుండా.

ఇప్పటికీ ఎవరి నోటివెంటైనా ప్రేమ అన్న మాట వినబడితే ఉలిక్కిపడతాడు జనార్దనం.

మళ్ళీ ప్రేమజోలికి పోకుండానే వాడి సంసారం వాడు చేసుకుంటూ కాలక్షేపం చేసుకువస్తున్నాడు మా జనార్దనం.

వాడిమట్టుకు వాడొక ఇంటివాడయ్యాడు. వెయ్యిళ్ళకి కాదేమోగాని, ఇప్పటిమట్టుకు పదింటికి మొగుడయ్యాడు మావాడు! ★

# కరుణామయి

విద్వాన్ ప్రయాగ

కరుణామయి కరుణామయి
కరుణామయి దేవీ!
త్వదంతరంగోత్తరంగ
కరుణా వరుణాలయాన
కరుడుగట్టి పొడవందెడు
మానవతామృత మాధురి!

ఏ కోన హృషీకేశ
ప్రాకట దశరూపకమై
రసరూపక మీ కరుణా
ప్రసర మౌచితీ ప్రచురము!

• • •

పసిపాపల కను గోసల
మురిసే దరహాసరసం,
ఎలజవ్వని నును జెక్కిలి
వలగొను కెంపుల సొంపులు,
చూలెంతల తలపులలో
జాలిగొలుపు వింత వలపు,
అపుడే నేర్చిన లాలులు
పాడే తల్లుల ప్రేమలు:—
కావా ఇవి అన్నీ మరి,
కరుణామయి! నీ కన్నుల
విరిసిన కలువల చలువలు,
మెరసిన వెన్నెల వన్నెలు!
కరుణామయి కరుణామయి
కరుణామయి దేవీ! ★